# కోడలు వచ్చిన రోజు!!

★

రచన: శ్రీ వినోద్‌కుమార్ దేశ్‌పాండే



అబ్బ! రాధ వచ్చేస్తుంది. తొందరగా వెళ్ళి రిసీవ్ చేసుకోవాలి. ఎంతో ఆతురత పైకి కనిపిస్తున్నా దాన్ని చిరునవ్వుతో దాచేయ డానికి ప్రయత్నిస్తున్నాడు. ఎలాగో వెళ్ళి గేటుదగ్గర నిల్చున్నాడు. స్వాగతం చెప్ప డానికి. అబ్బ! రాధ ఎంత మంచిది, తను పిలువగానే, తన ఆహ్వానాన్ని తిరస్కరించ కుండా వచ్చేస్తున్న ఆ రాధకు నామీద ఎంత అభిమానం, రాధ అభిమానికి పాత్రుడైన ఈ వేణుగోపాల్ ఎంత అదృష్టవంతుడు, పాపం పొద్దున్నించి కష్టపడి ఎం చక్కా ఆడ పిల్లలా వంటింట్లోకి వెళ్ళి టిఫిన్‌లు తయారుచేయ లేదూ, అవన్ని కేవలం రాధకొరకే, ఆఁ రాధకొరకే, ఆలోచిస్తున్న వేణుగోపాల్ రాధ పిలుపుతో ఉలిక్కిపడ్డాడు. తన ఆలోచనలకు తానే సిగ్గుపడ్తూ రాధను లోపలికి తీసుకెళ్ళాడు. అబ్బ! రాధ ఎన్ని విషయాలు మాట్లాడు తుంది. ఎంత మధురమైనదా కంఠం, 'తేనె లొలికించే పలుకులు' అంటే ఇవేకాబోలు. ఏది రాధ ఒక్కసారి నీ మధురమైన అధరా లతో 'వేణూ' అనవూ? నీవు 'వేణూ' అంటుంటే ఆ పదాలనుండి వెలువడే అమృ తాన్ని అస్వాదిస్తూ ఎన్నేళ్ళయినా గడపేస్తా రాధ, ఒక్కసారి వేణూ...

"అరే వేణుగా! నా పాలిటి పీనుగా" అన్న రూమ్ మేట్ సూర్యం కంఠంతో కలలు కంటున్న వేణుగోపాల్ ఉలిక్కిపడి లేచాడు, "అరె! తెల్ల వారిపోయిందే"

"నీలాగా సూర్యుడు కలలు కంటూ కూర్చుంటే ఇక లోకానికి వెలుగు నిచ్చినట్టే అయితే ఒక్కసారి 'వేణూ' అని అనవూ" అన్న సూర్యం మాటల్లో అలాగే లూంగీ సవరించుకుంటూ బాత్ రూమ్‌వైపు వెళ్ళాడు, సిగ్గుగా.

★ ★ ★

నిజంగా వేణుగోపాల్ ఎంత మంచివాడు, తన ప్రేమను సరిగ్గా అర్థంచేసుకున్నాడు. ఎంత చక్కగా మాట్లాడగలడు. నన్ను తన రూముకు రమ్మని పిలిచేముందు ఎంత మర్యాద, ఎంత ఆనుకువతో, ఏం మాట్లాడాలో తోచక తన ఆ గుండ్రటి కళ్ళని అటు - ఇటు త్రిప్పు తుంటే ఎన్ని అందాలు, కొన్ని రోజులైతే అవన్ని తన స్వంతం... వేణూ నీ రూముకొచ్చిన తర్వాత చాల చాల విషయాలు మాట్లాడుతాను. నీవేమో అలానే వింటూనే వాళ్ళో తలపెట్టుకొని...సిగ్గేస్తుంది...

"నిద్రలో సిగ్గేయడం అలవాటే కాని తొందరగా టీత్ వాషింగు, జడ దువ్వింగు, బాతింగు కానీయ్" అన్న లలిత మాటాల్తో ఉలిక్కిపడి లేచింది.

"ఎందుకే కమ్మని నిద్రని పాడుచేసావు"

'వేణూ...' అంటూ వెక్కిరించింది లలిత. బాత్ రూములోకి పరుగెత్తింది రాధ.

నా ప్రియమైన లలితకు—

నీవు తప్పక 5 గం॥లకు పార్కులో కలుసుకో గలవు. "ఛఛ ఇపుడు ఉత్తరం వ్రాసే మూడ్ లేదు" అనుకొని వ్రాసిన ఆ ఉత్తరాన్ని చించేసి తనే లలిత రూముకు వెళ్ళాడు. అదృష్టమే! లలిత రూములోనే ఉంది, ఏమో ఆలోచిస్తూంది...

★ ★ ★

సూర్యం బావరాక ఎన్ని రోజులైంది, నేడు ఎలాగైనా కల్సుకోవాలి. ఉత్తరం వ్రాస్తే? నోనో, మూడ్ లేదు. 'నేనే వెళ్ళాలి' అను కొని వెనక్కి తిరిగింది. సూర్యం ఎదురుగా నవ్వుతూ నిల్చున్నాడు.

★ ★ ★

సూర్యం, లలితలు వేణూ, రాధల పెళ్ళి గురించి చాలసేపు ఆలోచించారు. వాళ్ళకు తెల్సు 'పెద్దలు ఈ పెళ్ళికి ఎలాగూ ఒప్పుకోరు' అని. అందుకే ఏదో నిర్ణయానికివచ్చి చీకటి పడగానే లేచి వెళ్ళారు.

★ ★ ★

ఎంతో 'ఉన్నత జాతి' అని పేరుపొందిన బ్రాహ్మణ యువకుడు వేను, ఎంతో తక్కువ జాతి అని పేరు పొందిన కులానికి చెందిన


మా హృదయ పూర్వకమైన దీపావళి అభినందనలు!




* ఎలెక్ట్రిక్ మోటార్లు.
* కాఫీ గింజలను రుబ్బే యంత్రములు.
* కాఫి గింజలను రోస్టుచేసే యంత్రములు.
* నానపెట్టబడ్డ ఆహార ధాన్యాలను రుబ్బే యంత్రములు.

ఈ యంత్రములన్నీ తయారిస్తున్నాము. మీకు కావలసిన వాటికి ఆర్డరు చేస్తే వెంటనే పంపగలము.

ఆంధ్రప్రదేశంలోని ఏజన్సీ షరతులకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

వివరములకు :

Phone : 22430

JOTHI ENGINEERING WORKS

165, PATEL ROAD : : COIMBATORE-641009

అమ్మాయి రాధ మెళ్ళో ఆనందంగా నవ్వుతూ 'తాళి' కట్టాడు. విళ్ళిద్దర్ని ఆనందంగా దీవించారు. సూర్యం, లలితలు. పూజారికూడ దీవిస్తూ 'బాబు నీలాంటివారు జన్మిస్తువుంటే నేడు కాకపోయినా కొన్నాళ్ళకయినా ఈ దేశం ఎంతో బాగుపడుతుంది చల్లగా నూరేళ్ళు జీవించండి' అని.

★ ★ ★

వేను నాన్నగారికి పరిచయంచేస్తు 'ఈమె నా మరదలు, కాబోయే...పేరు లలిత'

నమస్కార, ప్రతినమస్కారాలు జరిగాయి.

'ఈమె మీ యింటి కోడలు, మిసెస్ వేను పేరు రాధ'

'నేనెన్నటికి ఫూల్ కాలేనోయ్! నాకు తెల్సు, డోంట్ ట్రయ్ టు మేక్ మి ఎ ఫూల్' నవ్వుతూ అన్నాడు వేను ఫాదర్.

'కాదండి...' అంటూ మాట్లాడపోయిన సూర్యాన్ని 'యు షటప్! తొందరగా స్నానాలుచేసి బోజనం చేయండి'

ఏమి మాట్లాడాలో తెలియక సందిగ్ధలో పడ్డారు నలుగురు.

★ ★ ★

వేను ఫాదర్, వాళ్ళ అమ్మతో,

'ఏమేఁ! నేడు కోడలు వచ్చిన రోజు. ఇంక కాసిన్ని స్వీట్స్...హాట్స్ చేస్తే...'

'ఏమండి...కోడలా?...'

'అవునే. ఈ రాధే, మన వేనుగాడి భార్య, మన కోడలు'

'మరి నే చెప్తె అలా మాట్లాడారేం సార్' అన్న సూర్యం మాటలని కట్ చేస్తు,

'నాకన్ని తెల్సులేవోయ్! నన్ను ఫూల్ చేద్దామని...'

'ఛే! ఛే! మనమే ఫూల్ అయ్యాము చివరకు...' అంటూ తృప్తిగా నవ్వుతూ బోజనంచేసారు.

## గమనిక

''కథాంజలి''లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ బాధ్యులుకాదు. —సంపాదకుడు.

TEX TOM
Trade Mark
BANIANS

మీ...
కుటుంబానికి కావలసినవాటిని ఎన్నుకోండి !!
- టెక్స్‌టామ్ -
* బనియస్లు.
* డ్రాయర్లు.
* చెడ్డీలు.
* కట్ బాడీలు.
తయారించువారు :—
టామ్‌టెక్స్ నిట్టర్స్, తిరుపూరు - 638602.